AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com
akshithanews | akshithatelugudaily

శనివారం 14, జూన్ 2025 | సంపుటి : 15 సంచిక : 225 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్



AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/AI | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure


# ఆ బాధ... వర్ణించలేం

- ప్రమాదస్థలాన్ని పరిశీలించిన ప్రధాని మోడీ
- ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
- ప్రధాని వెంట సిఎం భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు
- ఘటనపై విమానాశ్రయంలో అధికారులతో సమీక్ష
- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ

ఫైల్ ఫొటో







అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ-171 విమానం కుప్పకూలడం తో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు.

## దూకలేదు... శిథిలాల అడ్డుతో బతికా

- అంతా క్షణాల్లో జరిగిపోయింది
- ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది
- మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
- ఆస్పత్రిలో రమేశ్‌ను పరామర్శించిన ప్రధాని మోడీ

## 16న విచారణ

### కేటీఆర్‌కు మళ్ళీ నోటీసులు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోమారు నోటీసులు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబం ధించి ఈనెల 16న సోమవారం ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరువుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీబీ.. తాజాగా మరోసారి కేటీ-ఆర్‌కు నోటీసులు జారీ చేసింది.



## కొత్తగా 571 పాఠశాలలు



- హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో పాఠశాలలు ఏర్పాటు
- పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం
- విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బోధన
- అందుకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్



వార్త 8లో

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు.

## రేవంత్‌ను కలిసిన అడ్లూరి, వాకిటి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మాదిగ సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు సిఎం రేవంత్‌ను కలిసిన పలువురు కృతజ్ఞతలుతెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఆ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలి మంత్రివర్గ విస్తరణలో అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకు చోటు దక్కింది. అలాగే శాఖలను కూడా కేటాయించారు.







# ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా రైతు భరోసా ఆగదు

## రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి
## కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన రేవంత్ రెడ్డి
## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది
## ఖమ్మం పర్యటనలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనుకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రఘునాథపాలెం మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. రేగులచలక, కోయచెలక గ్రామాల్లో సీసీ రోడ్లు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని అభివర్ణించారు. దేశమంతా పాదయాత్ర చేసి కులగణనకు ఆలోచన చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పాలనలో దేశమంతా రూ. 70 వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో రూ. 21 వేల కోట్లు–రుణమాఫీ చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తుచేశారు. ఇతర జిల్లాల వారు ఖమ్మంలో నివసించాలనే ఆలోచనలు వచ్చేలా ఖమ్మం నగరాభివృద్ధి జరుగుతోందని తెలిపారు. అధికార పార్టీ వారు సర్పంచ్‌లు.. ఎంపీటీసీ జెడ్పీటీసీలుగా ఎన్నికైతే ప్రజలకు చేరువ కావొచ్చని మంత్రి చెప్పారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని చెప్పారు. పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని అన్నారు. ప్రజాభిమానం ఉంటే పదవులు అవే దక్కుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతుల రుణభారం తగ్గించేందుకు పాత రుణాల మాఫీ పూర్తయ్యిందని మంత్రి తెలిపారు. రైతు బంధు పేరుతో గతంలో అన్ని పథకాలు ఆపేశారు. కానీ ఇప్పుడు అన్నింటినీ ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ వస్తున్నాం. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లోకి నేరుగా వెళ్లింది రూ.36,000 కోట్లని వెల్లడించారు. విత్తనాల విషయంలో నకిలీ విత్తనాలను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నకిలీ విత్తనాల విషయంలో పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో షిప్ రాకపోవడం వల్ల ఇబ్బందులు వచ్చాయని చెప్పారు. యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. అన్ని జబ్బులకూ కారణం యూరియా. కేంద్రానికి కూడా సలహా ఇచ్చాను. యూరియా తగ్గిస్తే మన పంటలకు ప్రపంచ మార్కెట్ లో విలువ పెరుగుతుందని అన్నారు. డ్రై ల్యాండ్ పంటలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు–, గతంలో ఇచ్చినట్లే ఇప్పుడు కూడా మద్దతు ఇస్తామని చెప్పారు. తోటలు వేసిన రైతులకు కూడా రైతు భరోసా ఇచ్చే యోచనలో ఉన్నామన్నారు. పెంచిన మద్దతు మొత్తం రూ.6,000. మునుపు రూ.5,000 ఇస్తే, ఇప్పుడు పెంచాం అని తెలిపారు. పామాయిల్ ఉత్పత్తిపై ప్రాముఖ్యత పెరుగుతోంది. కొణిజర్లలో రిఫైనరీ, సీడ్ గార్డెన్ ఏర్పాటు– అవుతుంది. ఇది దేశంలో ఎక్కడా లేనిది. వచ్చే సీజన్‌కు వెంసూర్, కొణిజర్ల ఫ్యాక్టరీలు సిద్ధం చేస్తాం అని వెల్లడించారు. తెలంగాణలో మినిమం గ్యారెంటీ– ప్రైస్ ఉండాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి ప్రధానిని కలిసి ఒత్తిడి తీసుకురాగలమని భావిస్తున్నాం అని తెలిపారు. తెలంగాణ వరి ఉత్పత్తిలో టాప్ లో ఉందని గుర్తుచేశారు. కాళేశ్వరంపై ఈటల రాజేందర్ ఆరోపణలపై స్పందిస్తూ, కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు, కానీ అభివృద్ధి జరగాలని అన్నారు. అలాగే మార్కెట్ చైర్మన్ నియామకం ఎమ్మెల్యే పరిధిలో జరిగిందని పేర్కొన్నారు.

# ఎసిబి నోటీసులు ముమ్మాటికీ కక్షసాధింపే

## యధేచ్ఛగా దర్యాప్తు సంస్థల దుర్వినియోగం
## డైవర్షన్ పాలిటిక్స్ అమలుచేస్తున్న రేవంత్
## ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫార్ములా ఈ కార్ల రేసింగ్ వ్యవహారంలో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు మరోసారి విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపే తప్ప మరొకటి కాదని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎంఎల్‌ఎ హరీష్‌రావు ఎక్స్ వేదికగా ఆరోపించారు. తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ రెడ్డి దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నారని అనడానికి కెటిఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసులే నిదర్శనం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని నిరంతరం ప్రశ్నిస్తున్న కెటిఆర్ నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి నోటీసులు పంపించారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బిఆర్‌ఎస్‌ను బద్నామ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదని, రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయని పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేసింగ్‌తో తెలంగాణ ప్రతిష్ట పెరిగిందని, పెట్టు–బడులు కూడా వచ్చాయని తెలిపారు. తెలంగాణ ప్రతిష్ట పెంచినందుకా కెటిఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం నోటిసుల ప్రతాపం..? అని ప్రశ్నించారు. 2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం కృషిచేసి నిర్వహించలేకపోయారని, అలాంటిది బిఆర్‌ఎస్ ప్రభుత్వం,కెటిఆర్ కృషి వల్ల ఫార్ములా వన్ వంటి ప్రతిష్టాత్మక రేస్‌ను భారతదేశానికి అందులోనూ హైదరాబాద్‌కి తీసుకొని వచ్చారని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబాద్‌లో నిర్వహించి పెట్టు–బడులను ఆకర్షించారని, అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టు–బడి పెట్టేందుకు ముందుకు వచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటకలిపిందని మండిపడ్డారు. అందాల పోటీ–తో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నందుకు కెటిఆర్‌కి ఎసిబి నోటీసులు ఇచ్చిందని స్పష్టమవు తున్నదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని రకాలుగా వేధించినా ఆయన వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బిఆర్‌ఎస్ ఆపదు అని హరీష్‌రావు స్పష్టం చేశారు.



# ఆ బాధ... వర్ణించలేం

## ప్రమాదస్థలాన్ని పరిశీలించిన ప్రధాని మోడీ
## ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
## ప్రధాని వెంట సిఎం



నిమిషాలపై ఏఐ–171 విమానం కుప్పకూలడం తో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు.









## భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు
## ఘటనపై విమానాశ్రయంలో అధికారులతో సమీక్ష
## ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ

**అహ్మదాబాద్, అక్షిత ప్రతినిధి :**

అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలిం చారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకు న్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు. అక్క వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు.

# దూకలేదు... శిథిలాల అడ్డుతో బతికా

## అంతా క్షణాల్లో జరిగిపోయింది
## ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది
## మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
## ఆస్పత్రిలో రమేశ్‌ను పరామర్శించిన ప్రధాని మోడీ

అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది





ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు– ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది‘ అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు–చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11–ఏ సీటు–లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

# దోమల వృద్ధి చెందకుండ చూసుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ .బి.శ్రీనివాస్



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట పట్టణంలోని 12వ వార్డు పిల్లల మర్రి నందు సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి హాజరు ఆయిన మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూపట్టణప్రజలుతమఇండ్లలోనికూలర్లు,టైర్లు ,చెట్ల తొట్టిలలో మరియు నీరు నిల్వ వుండు ప్రాంతాలలో మురికినీరు నిల్వ లేకుండా మరియు అట్టి వాటిలో దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని అన్నారు,ఎప్పటి కప్పుడు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు,రానున్న వర్షా కాలము దృష్ట్యా శిధిలావస్థలో ఉండి కూలిపోవడానికి సిద్ధంగా వున్న ఇండ్లలో ప్రజలు నివసించ కుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లి నివ సించాలి అని అన్నారు,.. అదే విధంగా గృహ,వాణిజ్య ,వ్యాపార సంస్థల వారు తమ ఇండ్ల లోని చెత్తను తడి ,పొడి,హానికర మయిన చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలి అన్నారు,వార్డు లో మున్సిపాల్టీ సరఫరా చేయు నీటి ని టెస్టింగ్ చేయించుట జరిగింది.నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్వయం సహాయక గ్రూప్ గా ఏర్పాటు చేయుటకు మహిళలకు అవగాహన కల్పించుట జరిగింది.మరియు చిరు వ్యాపారాలు చేసుకొనే వారికీ గుర్తించి స్ట్రీట్ వెండర్ సంఘులు చేయుటకు ప్రతి పాదనలు తీసుకోవడం జరిగింది,మరియు వ్యాపార సంస్థలను గుర్తించి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయడం తో పాటు రానున్న వర్షా కాలం ను దృష్టిలో పెట్టుకొనిశిధిలావస్తలో కూలి పోవడానికి సిద్ధంగా వున్న భవనాల వారికీ నోటీసు లు జారీచేయుట జరిగింది అన్నారు ,ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీ.ఇ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,టీఎంసీ శ్వేత,వార్డ్ అధికారి నరేష్ ఎన్విరాన్ మెంట్ఇంజనీర్ శివ ప్రసాద్, వార్డు అధికారి మచ్చ రాంబాబు మహిళ సంఘము సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా చాహాత్ బాజ్ పాయి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా చాహత్ బాజ్పాయ్ నీ ప్రభుత్వం నియమించింది.ఈ మేరకు ఆమె శుక్రవారం బల్దియా ప్రదాన కార్యాలయం లో బాధ్యతలు చేపట్టారు.ప్రజల సమస్యలు సత్వర పరిష్కారానికి అందరి సహకారం తో బల్దియా సేవలు మరింత ముందుకు తీసుకువెల్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు, అధికారులు, ఉద్యోగులు నూతన కమిషనర్ కు శు భాకాంక్షలు తెలిపారు. ఇక్కడ కమిషనర్ గా పనిచేసిన అశ్వని తానాజీ వాకడే ను జాయింట్ కలెక్టర్ గా బదిలీ చేసారు.

# రవికుమార్ యాదవ్ ను కలిసిన బీజేపీ శ్రేణులు ...



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

విదేశీ పర్యటనను దిగ్విజయంగా ముగించుకొని నగరానికి తిరిగి వచ్చిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ ను మసీద్ బండలోని అయన కార్యాలయం లో శుక్రవారం రోజు మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్, అభిరామ్, జాజేరావు శ్రీను, ప్రభాకర్, నరేష్, హరీ లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే విదేశీ పర్యటన, సందర్శించిన ప్రదేశాల విషయాల గురించి పిచ్చా పాటిగా వారితో ముచ్చటించారు.

# విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన రవి కుమార్ యాదవ్ ను కలసిన బిజెపి శ్రేణులు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

విదేశీ పర్యటన ముగించుకుని శుక్రవారం రోజు స్వదేశానికి తిరిగి వచ్చిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ ని శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మసీద్ బాండ కార్యాలయంలో హఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ లు వారికి స్వాగతం పలకడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రాజేష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.



# బడి బాటలో అక్షరాభ్యాసం



**నడిగూడెం, అక్షిత న్యూస్ :**

సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో ని ప్రాథమిక పాఠశాలలో బడిబాటలో భాగంగా ఈరోజు విద్యార్థిని విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బండారు శోభారాణి పాల్గొని విద్యార్థులకు పలక బలపాలను బహుకరించారు వాటి ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద పుల్లయ్య ఉపాధ్యాయులు గ్రామస్తులు కలిసి అక్షరాభ్యాసాన్ని చేశారు ఈ కార్యక్రమంలో మంకీ బాత్ నాయకులు బాలకృష్ణ ఉపాధ్యాయులు మొలుగూరి కరుణ, సిఆర్ పి నందిగామ రామారావు, అంగన్వాడి ఆయా సాయమ్మ, సర్వీస్ పర్సన్ ములుగురి ఉపేందర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# విద్య ద్వారానే సమాజంలో ఉన్నత విలువ



### -ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్.

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

పేద ధనిక తేడా లేకుండా సమాజంలో ఉన్నత విలువ గౌరవం విద్య ద్వారానే సాధ్యమవుతుందని సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు.శుక్రవారం రాయపోల్ మండల కేంద్రం, కృష్ణసాగర్ గ్రామాలలో ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ కోసం డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా. కొరివి వినయ కళ, డా. ఆర్. సుహాసిని లతో కలిసి గోడపత్రిక ఆవిష్కరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పేదరికం అసమానతలు తొలగిపోవడానికి విద్య ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి గురుకులాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని సామాజికంగా, ఆర్థికంగా, ఎదగడానికి ఉపయోగించుకోవాలని కోరారు. జ్ఞానమే సమాజంలో మన స్థాయిని నిర్ణయిస్తుందని, జ్ఞానాన్ని అర్జించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కూడా దక్కుతాయని పేర్కొన్నారు. యువత అనేక చెడు వ్యసనాలకు బానిసలుగా మారి భవిష్యత్తును వృధా చేసుకుంటున్నారని,వాటన్నింటి నిర్మూలనకు విద్యనే సరైన ఔషధమని పేర్కొన్నారు. విద్య ద్వారా మంచి చెడుల విచక్షణ తెలుస్తుందని తద్వారా సమాజంలో జీవించడానికి అవసరమైన మౌలిక విషయాలను అవగాహన చేసుకోవడానికి తోడ్పడుతుందన్నారు. సమాజ మార్పుకు నాంది పలికిన బుద్ధుడు, పూలే, అంబేద్కర్ లు విద్య ద్వారా మాత్రమే ప్రపంచ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య మరియు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, గ్రామీణ ప్రాంత విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని సూచించారు. గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి అడ్మిషన్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్ట్ మన్నె గణేష్,గౌరిగారి పర్ష రాములు, మహమ్మద్ సాజీద్, తుడుం ఇంద్రకరణ్, రాంపల్లి సతీష్, తుడుం ప్రశాంత్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ గెలల నాణ్యత యాజమాన్య పద్ధతుల పైన శిక్షణ



**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి...**

ఆయిల్ పామ్ తోటలను సాగు చేసే రైతులు ప్రాథమిక దశ లోనే సరైన యాజమాన్యం పద్ధతులు పాటించినట్లు అయితే మంచి దిగుబడి సాధించ వచ్చు అని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ జే హరీష్ అన్నారు. శుక్రవారం మండలం లోని కేశ్వపురం గ్రామం లో సాగు చేస్తున్న తూము వెంకన్న, సత్యనారాయణ ల ఆయిల్ పామ్ తోటలో గెలల కోత, నాణ్యత ప్రమాణలా పైన రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలను సాగు చేసే రైతులు యాజమాన్యం పద్ధతులు పాటించినట్లు అయితే దీర్ఘ కాలం పాటు మంచి దిగుబడి సాధించి ఆర్థికంగా అభివృద్ధి సాధించ వచ్చు అన్నారు. ఆయిల్ పామ్ తోటలు నీటి ఎద్దడి కీ గురికాకుండా చూసుకోవాలన్నారు. షెడ్యూల్ ప్రకారం ఎరువులు వేసి నట్లు అయితే నాణ్యమైన దిగుబడి వస్తుందన్నారు.ఉద్యాన శాఖ ద్వారా తోటల సాగు కూ ప్రోత్సాహం అందిస్తున్నరని రైతులు రాయితిలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో జూనియర్ మేనేజర్ వి శశి కుమార్,పతంజలి ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ పి అశోక్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, యనగందుల రమేష్, నాగరాజు,రైతులు కేశవ్ రెడ్డి, తూము రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ హెచ్ పీఎస్ ఆధ్వర్యంలో నేడు మదన్ లాల్ సంస్మరణ సభ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ సంస్మరణ సభను జెడ్పీ కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 14 న శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోత్ భద్రు నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యావంతుడిగా సర్పంచ్ స్థాయి నుంచి క్రమక్రమంగా వైరా ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన మదన్ లాల్ సేవలు మరువలేనివని అన్నారు. బంజార జాతికి అందించిన సేవలు మరువలేనవని అలాంటి నాయకులను గుర్తు చేసుకుంటూ సంస్మరణ సభలు నిర్వహించుకోవడం వారికి అందించే నిజమైన నివాళి అన్ని భద్రు నాయక్ పేర్కొన్నారు.ఎల్ హెచ్ పీఎస్ వీరనారీమణు ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని రాజకీయాలకు కుల మతాలకు అతీతంగా హాజరై నివాళులర్పించాలని పిలుపునిచ్చారు.




# ఘనంగా అక్షరాభ్యాసం

### మునుగోడులో ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి




**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

మునుగోడు గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ లో శుక్రవారం వరకు 1 వ తరగతి లో జాయిన్ అయిన నూతన విద్యార్థులకు నల్లగొండ విద్య శాఖ అధికారి బొల్లారం బిక్షపతి చేతుల మీదుగా అంగ రంగ వైభవంగా అక్షరాభ్యాసం నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి భిక్షం గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లితండ్రులు,గ్రామ పెద్దలు హాజరయ్యి ఈ సారి గ్రామం లోని విద్యార్థులు అందరూ మీ పాఠశాల లోనే జాయిన్ చేస్తామని, ఈ పాఠశాలలో ఉత్తమ ఇంగ్లీష్ విద్యను అందిస్తున్నారు అని వారు కొని యాడారు. ఈ సందర్భముగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యలో ఎంతో ముందుకు వెళ్తుంది అని, ఈ పాఠశాలలో చదువుతున్న వారికి గురుకులాలు సీట్లు వస్తున్నాయ్ అని ,ఈ స్కూల్ లో మంచి స్టాఫ్ ఉందని ఇంకా విద్యార్థులు జాయిన్ ఐతే ఇంకా అదనంగా ఇద్దరు టీచర్స్ ను ఇస్తా అని చెప్పారు.మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఈ పాఠశాల కార్పొరేటర్ స్థాయిని మించి ఉందని, ఈ గ్రామ ప్రజల విశ్వాసాన్ని పొందిన ప్రధానోపాధ్యాయులుమరియు స్టాఫ్ అదృష్ట వంతులని వారు కొని యాడారు. అందరూ కూడా ఈ సారి ఎం పి పి ఎస్ మునుగోడు లోనే జాయిన్ చేయిస్తాం అని పేరెంట్స్ అందరూ హామీ ఇచ్చినందుకు వారికి శుభాకాంక్షలు తెలియ చేశారుమునుగోడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య మాట్లాడుతూమునుగోడు ఉన్నత పాఠశాల కూడా ఈ సారి క్రమశిక్షణ తో కూడిన మంచి విద్యను అందిస్తామని ఈ సారి హైస్కూల్ విద్యార్థులు అందరినీ మా పాఠశాలకు పంపమని తల్లి తండ్రులను కోరారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఛైర్మెన్ శాహద ,పి ఆర్ టి యు మునుగోడు మండల ప్రధాన కార్యదర్శి మేకల అన్నపు రెడ్డి పాఠశాల బృందం జయశ్రీ ,అపర్ణ ,భవాని ,నవ్య ,లక్ష్మీ ప్రసన్న ,సవిత పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శుక్రవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఐ ఎన్ సి నుండి రాజేష్, టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్ హరి శంకర్, పాల్గొన్నారు.

# చిన్నారులకు అక్షరాభ్యాసం



**అక్షిత న్యూస్,మాడ్గులపల్లి/వేములపల్లి:**

ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు ఆగామోత్కూర్ సెక్టార్, పాములపాడు-2 అంగన్వాడి టీచర్ కుర్రి లక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా వేములపల్లి మండలం సల్కులూరు-1 అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం అమ్మ మాట అంగన్వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేబద్రాలకు వచ్చిన చిన్నారులకు అక్షరాబ్యాసం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు కుర్రి లక్ష్మి ,జ్యోతి,లు మాట్లాడుతూ అమ్మఒడి అంగన్వాడి అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో అమ్మలాంటి ఆలనా పాలనా ఆట పాటలతో విద్యను అందించడం జరుగుతుందన్నారు.చిన్నారుల శారీరక అభివృద్ధి సాంఘిక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో విద్యను బోధించడం జరుగుతుందని చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.కొండయ్య,ఉపాధ్యాయులు ఎం. నగేష్ నాయక్,జి సైదిరెడ్డి, వెంకన్న, సంధ్య, ఆదిలక్ష్మి, ఆయాలు కొమ్ము నీలమ్మ,గుగ్గిళ్ళ వసంత, లతో పాటు గ్రామ పెద్దలు తల్లులు ,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట




# సౌతాఫ్రికా ముందు 282 పరుగుల టార్గెట్

**అక్షిత ప్రతినిధి :**

ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్ లో 207 పరుగులకు ఆలౌట్ క్రికెట్ అభిమానుల ఉత్కంఠను తారాస్థాయికి చేర్చిన ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ (%ఔజ%) ఫైనల్ 2025లో, దక్షిణాఫ్రికాకు ఆస్ట్రేలియా 282 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. లార్డ్స్‌లోని బౌలర్‌లకు స్వర్గధామమైన పిచ్‌పై ఈ లక్ష్యం దక్షిణాఫ్రికాకు ఒక సవాలుగా మారనుంది. ఆస్ట్రేలియా తమ రెండవ ఇన్నింగ్స్ లో 207 పరుగులకు ఆలౌట్ కావడంతో, మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం 74 పరుగులతో కలిపి మొత్తం 281 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించుకుంది.మ్యాచ్ మొదటి రెండు రోజులు బౌలర్లదే ఆధిపత్యం. ఇరు జట్ల బ్యాటర్లు పరుగులు చేయడానికి తీవ్రంగా శ్రమించారు. దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్ లో 138 పరుగులకు ఆలౌట్ కాగా, ఆస్ట్రేలియా 212 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్ లో కూడా టాప్ ఆర్డర్ తడబడినప్పటికీ, మిచెల్ స్టార్క్ (58), జోష్ హేజెల్ వుడ్ (17) చివరి వికెట్ కు విలువైన భాగస్వామ్యం నెలకొల్పి ఆస్ట్రేలియాను గౌరవప్రదమైన స్థితికి చేర్చారు.లార్డ్స్ లో 250కి పైగా పరుగుల లక్ష్యాన్ని ఛేదించడం టెస్ట్ చరిత్రలో కేవలం మూడు సార్లు మాత్రమే సాధ్యమైంది. 1984లో వెస్టిండీస్ 344 పరుగులను, 2004లో ఇంగ్లాండ్ 282 పరుగులను, 2022లో ఇంగ్లాండ్ 277 పరుగులను విజయవంతంగా ఛేదించాయి. ఈ గణాంకాలు దక్షిణాఫ్రికా ముందున్న సవాలును స్పష్టంగా తెలియజేస్తున్నాయి. అయితే, ఈ డబ్ల్యూటీసీ ఫైనల్ లో ఏ క్షణంలోనైనా మ్యాచ్ స్వరూపం మారే అవకాశం ఉంది. పిచ్ ఇంకా బౌలర్లకు అనుకూలంగా ఉన్నప్పటికీ, నాలుగవ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడానికి కొంత తేలికపడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దక్షిణాఫ్రికా బ్యాటర్లు ఈ కఠినమైన లక్ష్యాన్ని ఛేదించి చరిత్ర సృష్టిస్తారా, లేదా ఆస్ట్రేలియా తమ బౌలింగ్ పదునుతో డబ్ల్యూటీసీ టైటిల్‌ను నిలబెట్టుకుంటుందా అనేది చూడాలి. తొలి రోజు తరహాలోనే రెండో రోజు కూడా బౌలర్ల హవానే నడిచింది. మొత్తం 14 వికెట్లు నేలకూలాయి. అంతకుముందు 43/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే కుప్పకూలింది. డేవిడ్ బెడింగ్‌హమ్(111 బంతుల్లో 6 ఫోర్లతో 45), టెంబా బవుమా(84 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 36) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఈ ఇద్దరూ



ఐదో వికెట్‌కు 64 పరుగులు జోడించారు. ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్(6/28) ఆరు వికెట్లతో సౌతాఫ్రికా పతనాన్ని శాసించాడు. కమిన్స్‌కు తోడుగా మిచెల్ స్టార్క్(2/41) రెండు వికెట్లు తీయగా..జోష్ హజెల్ వుడ్(1/27)కు ఓ వికెట్ దక్కింది. వర్షం అంతరాయం కలిగించడం సౌతాఫ్రికా కొంపముంచింది. వర్షం అనంతరం పిచ్ కండిషన్స్ బౌలింగ్‌కు అనుకూలంగా మారడంతో సౌతాఫ్రికా బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లోనూ సఫారీ బౌలర్లు నిప్పులు చెరిగారు. దాంతో ఉస్మాన్ ఖవాజా(6), కామెరూన్ గ్రీన్(0), స్టీవ్ స్మిత్(13), ట్రావిస్ హెడ్(9), బ్యూ వెబ్‌స్టర్(9), ప్యాట్ కమిన్స్(6) తీవ్రంగా నిరాశపరిచారు. మిచెల్ స్టార్క్ సాయంతో అలెక్స్ క్యారీ పోరాడాడు. ఈ జోడీని విడదిసే అవకాశాలను సౌతాఫ్రికా చేజార్చుకుంది. డీఆర్‌ఎస్‌లను వృథా చేసుకోవడంతో పాటు స్టార్క్ ఇచ్చిన క్యాచ్‌లను అందుకోలేకపోయింది. దాంతో ఆసీస్ గౌరవప్రదమైన స్కోర్ అందుకుంది. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా విజయం సాధించాలంటే అద్భుతం జరగాలి. తొలి ఇన్నింగ్స్‌లో 200 పరుగులు చేయలేకపోయినా.. సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 200 ప్లస్ లక్ష్యాన్ని అందుకోవడం కష్టమనే చెప్పాలి.




## ఇంగ్లాండ్ పర్యటన నుంచి మధ్యలోనే వెనుదిరిగిన గంభీర్

**అక్షిత ప్రతినిధి :**

టీమ్ఇండియా ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. ఈ టూర్?లో ప్రత్యర్థి ఇంగ్లాండ్?తో భారత్ ఐదు టెస్టు మ్యాచ్?ల సిరీస్ ఆడనుంది. జూన్ 20న తొలి వ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో భారత జట్టు నెట్స్?లో తీవ్రంగా శ్రమిస్తోంది. శుక్రవారం ఇంగ్లాండ్?తో ఇన్?ట్రా స్క్వాడ్ మ్యాచ్ కూడా ఆడాల్సి ఉంది.ఈ పరిస్థితుల్లో హెడ్ కోచ్ గంభీర్ శుక్రవారం భారత్?కు బయల్దేరాడు. ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా ఇంగ్లాండ్ పర్యటన నుంచి మధ్యలోనే వచ్చేస్తున్నట్లు క్రీడా వర్గాలు తెలిపాయి. 'ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా, భారత్ హెడ్ కోచ్ గంభీర్ ఇంగ్లాండ్ టూర్ నుంచి భారత్?కు తిరిగి వచ్చేస్తున్నాడు' అని క్రీడా వర్గాలు మీడియాకు వెల్లడించాయి. కాగా, టీమ్ఇండియా ఆటగాళ్లతోపాటు గంభీర్ ఇటీవల ఇంగ్లాండ్?కు బయల్దేరాడు. షెడ్యూల్ ప్రకారం అతడు సిరీస్ ముగిసే దాకా అక్కడే ఉండాలి. కానీ, వ్యక్తిగత కారణాల వల్ల ఇంతలోనే గంభీర్ తిరుగు ప్రయాణం అయ్యాడు.అయితే రోహిత్, విరాట్ రిటైర్మెంట్ అవ్వడం వల్ల సీనియర్లు లేకుండానే యువ కెప్టెన్ గిల్ సారథ్యంలో భారత్ ఈ సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యంలో గంభీర్ కూడా తిరిగి వస్తుండడం జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపే ఛాన్స్ ఉంది.

భారత టెస్టు జట్టు : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్

భారత్‌తో తొలి టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు : షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్సే, సామ్ కుక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జామీ ఓవర్‌టన్, ఆలీ పోప్, జో రూట్, జామీ స్మిత్ (వికెట్), బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోష్ టోక్స్, క్రిస్

# కోలుకున్న స్టాక్ మార్కెట్లు

## సెన్సెక్స్ 260, నిఫ్టీ 12 పాయింట్ల లాభం

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా లాభపడ్డాయి. అమెరికా-భారత్ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశాలుండటం, రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లుకావడం మదుపరులను కొనుగోళ్ల వైపు నడిపించాయి. వీటికి తోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఎగబడి కొనుగోళ్లు జరపడం, అంతర్జాతీయ మార్కెట్లు ఆశాజనకంగా ట్రేడవడంతో సూచీలకు ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇంట్రాడేలో 900 పాయింట్లకు పైగా లాభపడిన 3 0 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 259.75 పాయింట్లు అందుకొని 80,501.99 వద్ద ముగియగా, మరో సూచీ నిఫ్టీ 12.50 పాయింట్లు పెరిగి 24,346.70 పాయింట్లకు చేరుకున్నది. ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించడంతో అదానీ పోర్ట్ షేరు 4 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు బజాజ్




ఫైనాన్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, ఎస్బీఐ, మారుతి, టాటా మోటర్స్, ఐటీసీ, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ముగియగా..నెస్లె, ఎన్‌టీపీసీ, కొటక్ మహీంద్రా బ్యాంక్, పవర్‌గ్రిడ్, టైటాన్ షేర్లు నష్టపోయాయి. రంగాలవారీగా సర్వీసెస్ 1.67 శాతం అధికంకాగా, ఆయిల్ అండ్ గ్యాస్, ఎనర్జీ, ఐటీ రంగ షేర్లకు మదుపరుల నుంచి మద్దతు లభించగా..టెలికం, కన్స్యూమర్ డ్యూరబుల్, పవర్, యుటిలిటీ, మెటల్, రియల్టీ రంగ షేర్లు నష్టపోయాయి.

## బ్యాంకులపై ఆర్బీఐ భారీ జరిమానా

ముంబై,

నాలుగు బ్యాంకులకు రిజర్వు బ్యాంక్ షాకిచ్చింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందుకుగాను ఐసీఐసీఐ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాతోపాటు మరో రెండు బ్యాంకులపై భారీ స్థాయిలో జరిమానా విధించింది. వీటిలో ఐసీఐసీఐ బ్యాంక్‌పై రూ.97.80 లక్షలు, బ్యాంక్ ఆఫ్ బరోడాపై రూ.61.40 లక్షలు, ఐడీబీఐ బ్యాంక్‌పై రూ.31.8 లక్షలు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రపై రూ.31.80 లక్షల చొప్పున విధించింది. కేవైసీ నిబంధనలు పట్టించుకోకపోవడం, సైబర్ సెక్యూరిటీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వల్లనే జరిమానా విధించింది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## కీలక ఖనిజాన్వేషణలో సింగరేణి

**హైదరాబాద్**

సింగరేణి తాజాగా కీలక ఖనిజాల అన్వేషణ, పరిశోధన రంగాల్లో తొలి అడుగు వేసింది. ఈ దిశగా సీఎస్ఐఆర్(కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసర్చ్), ఐఎంఎంటీ (ఇనిస్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నది. గురువారం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో నీతి ఆయోగ్ సభ్యుడు, డీఆర్డీవో రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ వీకే సారస్వత్ సమక్షంలో సింగరేణి జీఎం (ఎక్స్‌ప్లోరేషన్) బీ శ్రీనివాస్, జీఎం(బీడీ అండ్‌ఎస్పీ) రామదాసు, సీఎస్ఐఆర్, ఐఎంఎంటీ చీఫ్ సైంటిస్ట్..హైడ్రో మెటలర్జీ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ కాళీ సంజయ్ అగ్రిమెంట్‌పై సంతకాలు చేశారు.ఈ సందర్భంగా సింగరేణి చైర్మన్ బలరాం మాట్లాడుతూ వ్యాపార విస్తరణలో భాగంగా ప్రభుత్వాల సూచనల మేరకు కీలక ఖనిజాల అన్వేషణలోకి అడుగు పెట్టామన్నారు. ఈ రంగంలో సీఎస్ఐఆర్-ఐఎంఎంటీలు సాంకేతిక సహకారం అందిస్తాయని వెల్లడించారు. సింగరేణి ఓపెన్ కాస్టుల్లో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయిందని తెలిపారు. అలాగే ఎన్టీపీసీ నుంచి విద్యుత్ ఉత్పత్తి సమయంలో విడుదలయ్యే ఫ్లైయాష్‌లోనూ ఈ మూలకాలను కనుగొన్నారన్నారు.మణుగూరు సమీపంలోని దుర్గంగుట్ట బ్లాక్‌లో సగటున 266.21 పీపీఎం స్థాయిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు జీఎస్ఐ నిర్ధారించిందని, మొత్తంగా సింగరేణి గనుల్లో లాంథనం, సీరియం లాంటి ఆరు రకాల రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, ఇట్రిడియం, స్కాండియం, డిస్ప్రోజియం లాంటి హెవీ రేర్ ఎర్త్ మూలకాల ఉనికిని గుర్తించామన్నారు.

# కొన్నెలో కత్తితో దాడి...? ఇద్దరికీ తీవ్ర గాయాలు...! ఒక్కరి పరిస్థితి విషమం...!!




**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలో కుర్రం కిష్టయ్య, కుర్రం నరసింహులు ఇద్దరూ సొంత అన్నదమ్ములు... ఇద్దరికీ భూమి సమస్యలు ఉన్నాయి, నిన్న సాయంత్రం గురువారం రోజున వ్యవసాయ పొలాల్లో నరసింహులు కుమారుడు గణేష్ కిష్టయ్య, అతని కుమారుడు భాస్కర్ తో గొడవ పడ్డారు. వారు తమ ఇంటికి వచ్చిన తర్వాత, కుర్రం నరసింహులు, అతని భార్య అంజమ్మ, అతని కుమారుడు గణేష్ తమ మనస్సులో పగ పెంచుకుని... కుర్రం కిష్టయ్య ఇంటికి వెళ్లి కిష్టయ్య కుటుంబంతో గొడవపడి వారిని చేతులతో కొట్టారు. ఆ సమయంలో గణేష్ కిష్టయ్య, అతని కుమారుడు భాస్కర్ పై కత్తితో దాడి చేశాడు...? ఆ దాడిలో కిష్టయ్య, అతని కుమారుడు భాస్కర్ తీవ్రంగా గాయపడ్డారు... వారిని చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. భాస్కర్ భార్య ఫిర్యాదు మేరక ఎస్సై ఎస్.కె హమీద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## –రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం గిడ్డంగుల సంస్థ గోడౌన్ ఆవరణలో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పరిశీలించారు. పనులను నాణ్యతతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడకుండా సీసీ రోడ్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రతిపదికన పూర్తి చేయాలన్నారు. మంచిగా లెవెల్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజు గోడౌన్ మేనేజర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలిసిన టీజీవో ఖమ్మం జిల్లా

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అనుదీప్ దురిశెట్టి ని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి మర్యాదపూర్వకముగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పని చేద్దాము జిల్లాకు మంచి పేరు తీసుకురావడానికి మీరందరూ సహకరించాలని కోరినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి పూల మొక్కతో జిల్లా కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ట్రెజరర్ రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ సూరంపల్లి రాంబాబు డాక్టర్ శ్రీనివాస్ ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి కలెక్టరేట్ ఏవో స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం లో మరణించిన వారికి నివాళి..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తీవ్ర విషాదకరం. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారిని గుర్తుచేస్కుంటూ మౌనం పాటించి నివాళులు అర్పించారు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, స్టాండింగ్ కమిటీ మెంబెర్ వి. జగదీశ్వర్ గౌడ్ ఆయన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఈ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ. బాధిత కుటుంబాలకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాము అని అన్నారు.



# ప్రత్యామ్నాయ సాగు మేలు




## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రైతులు వ్యవసాయం ద్వారా మంచి లాభాలు సంపాదించేందుకు ఎప్పుడూ పండించే సాధారణ పంటలు కాకుండా, ఉద్యాన, వాణిజ్య పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ పంటల వల్ల అధిక దిగుబడి, ఆదాయం వస్తుందని అన్నారు. ముఖ్యంగా ఇటీవలి కాలంలో పలువురు రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తూ మంచి లాభాలను పొందుతున్నారని, నల్గొండ జిల్లాలో విభిన్న పంటలను పండించి అధిక ఆదాయం ఆర్జిస్తున్న రైతుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, అంతాయ గూడెం లో రైతు కమలాకర్ రెడ్డి సాగు చేస్తున్న "అంజీర"తోటను పరిశీలించారు. అంజీర ఎన్ని ఎకరాలలో సాగు చేస్తున్నారని? పండిన పంటను ఎక్కడ అమ్ముతున్నారని? మార్కెట్ ఉందా? నీటి సౌకర్యం ఉందా? ఫామ్ పాండు ఏమైనా నిర్మించుకున్నారా ? బ్రాండింగ్ ,మార్కెటింగ్ ,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.



తొమ్మిది ఎకరాలలో అంజీర సాగు చేశామని, ప్రస్తుతం ఇది మొదటి పంట అని, 15 నెలలు అవుతున్నదని, ఈ జనవరి నుండి దిగుబడి మొదలయిందని, ఒక ఎకరాకు రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందని, డ్రిప్ పద్ధతిలో నీళ్లు అందిస్తున్నామని, ప్రస్తుతం ఎకరాకు నాలుగు టన్నుల దిగుబడి వస్తున్నదని, సరాసరి ఎకరాకు లక్ష ఇరవై వేల రూపాయల లాభం వస్తున్నదని ,స్థానిక మార్కెట్ తోపాటు, చెన్నై, బెంగళూరు వంటి పట్టణాలకు పంపిస్తున్నామని, గతంలో వాటర్ మిలన్, బొప్పాయి,వంకాయ వంటి పంటలు పండించడం జరిగిందని, ఇప్పుడు వాటికి బదులుగా అంజీర తోటను పెంచుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంజీర కు బ్రాండింగ్ చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ,అలాగే మార్కెటింగ్ లో సహాయం చేసే అంశం, స్థానిక స్వయం సహాయక మహిళా సంఘాల సహకారంతో వీలైతే ఒక రైతు ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించి దాని ద్వారా మార్కెటింగ్ కు చర్యలు తీసుకోవాలని ,ప్యాకింగ్ హౌస్ కు ఆర్థిక సహాయం అందించే విషయం పరిశీలించాలని ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డిని ఆదేశించారు. జిల్లాలో అంజీర తోపాటు, ఇతర ఉద్యాన పంటలు, పప్పుధాన్యాలు పండిస్తున్న రైతుల పంటలకు బ్రాండింగ్ కల్పించే విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించాలని, స్వయం సహాయక బృందాలతో అనుసంధానం చేసుకుని రైతులకు మంచి ధర వచ్చేలా, మార్కెటింగ్ లభించే విధంగా లేబులింగ్ చేసి పంపించేలా ఉన్న అవకాశాలు అన్నింటిని పరిశీలించాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతు కమలాకర్ రెడ్డి సుగుణమ్మ దంపతులను శాలువాతో సన్మానించారు. వారు పండిస్తున్న అంజీర తోట బాగుందని, వీరిని చూసి ఇతర రైతులు కూడా ముందుకు రావాలని ఉద్యాన శాఖ ద్వారా డ్రిప్, మొక్కలకు సబ్సిడీపై ఆర్థిక సహాయం అందించేందుకు అవకాశాలు ఉన్నాయని ,వీటిని రైతులు సద్వినియోగం చేసుకొనిఉద్యాన, వాణిజ్య పంటల వైపు దృష్టి సారించాలని ,వీటి ద్వారా ఎక్కువ ఆదాయం పొందవచ్చునని తెలిపారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి అనంత రెడ్డి,తహసిల్దార్ పరశురాం,ఇతర అధికారులు,త దితరులు ఉన్నారు.

# ఆకునూరు భూభారతి రెవెన్యూ సదస్సులో 251 దరఖాస్తులు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా, శుక్రవారం చేర్యాల మండలం ఆకునూరు గ్రామ రైతు వేదిక ఆవరణంలో స్థానిక మండల తాసిల్దార్ దిలీప్ నాయక్ ఆధ్వర్యంలో భూభారతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు ద్వారా భూ సమస్యలు ఉన్న గ్రామ రైతుల నుండి 251 దరఖాస్తులు స్వీకరించినట్లు తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు రాజేందర్ రెడ్డి, ఐలయ్య, రెవెన్యూ సిబ్బంది మరియు చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, పిఎసి ఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, సీనియర్ మండల నాయకులు ముత్యాల యాదగిరి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బూమని బాలరాజు, కాంగ్రెస్ గ్రామ నాయకులు వెలుగల రఘువీర్, సుద్దాల బాపురెడ్డి, సూర సంపత్, ఉడుత బాలరాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వియత్నాం విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్న గీతం అధ్యాపకుడు..

## రెండు వారాల వర్క్ షాప్ నిర్వహణ కోసం తరలి వెళ్తున్న డాక్టర్ నిరంజన్ అప్పస్వామి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సీఎస్ఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్ అప్పస్వామి వియత్నాం విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై శిక్షణ ఇవ్వనున్నారు. హోచిమిన్ సిటీలోని వియెన్ డాంగ్ కళాశాల సైబర్ సెక్యూరిటీపై రెండు వారాల కార్యశాల నిర్వహించడానికి ఆయనను అధికారికంగా ఆహ్వానించింది. దీనిని జూన్ 16 నుంచి జూలై 1, 2025 మధ్య నిర్వహించనున్నారు. డాక్టర్ నిరంజన్ అంకితభావంతో కూడిన విద్యావేత్త, పరిశోధకుడు, సైబర్ సెక్యూరిటీ విద్య, అభ్యాసాన్ని అభివృద్ధి చేయడంలో బలమైన నిబద్ధత కలిగి ఉన్నారు. ఆన్ లైన్ సైబర్ దాడులకు వ్యతిరేకంగా వినియోగదారుల రక్షణ కోసం ఆయన పరిశోధన చేశారు. దాదాపు 21 పాఠ్య పుస్తకాలతో పాటు సీ, సీం, జావా, పైథాన్, డేటా స్ట్రక్చర్స్, నెట్ వర్క్ సెక్యూరిటీ వంటి సంక్లిష్ట విషయాలను సరళీకరించి, అభ్యాసకులకు అందుబాటులోకి తెచ్చారు. డాక్టర్ నిరంజన్ ఇప్పటివరకు 12 పరిశోధనా పత్రాలను (నాలుగు వెబ్ ఆఫ్ సైన్స్ లో, ఎనిమిది స్కోపస్ లో) ప్రచురించారు. మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, అసాధారణ గుర్తింపు (అనామలీ డిటెక్షన్), గోప్యతను (ఫిషింగ్) దొంగిలించకుండా నివారించడం, సురక్షిత పంపిణీ (సెక్యూర్ కీ డిస్ట్రిబ్యూషన్) వంటివాటిలో ఆయన నైపుణ్యం సాధించారు. డాక్టర్ నిరంజన్ కు విద్య పట్ల ఉన్న అంకితభావం తరగతి గదిని దాటి విస్తరించి, 'ప్రోగ్రామింగ్ విత్ నిరంజన్' పేరిట యూట్యూబ్ ఛానెల్ ద్వారా పలువురికి నాణ్యమైన విద్యా విషయాలను అందిస్తున్నారు. సాంకేతిక సమాజంపై ఆయన గణనీయమైన ప్రభావాన్ని గుర్తించి, ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఐ ట్రిపుల్ ఈలో సీనియర్ సభ్యత్వంతో పాటు ఐఈటీఈ ఇండియా ఫెలోషిప్ ను కూడా ఇచ్చి సత్కరించారు. కోర్ జావా, ఫ్లట్టర్ ప్రోగ్రామింగ్, కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగంపై డాక్టర్ నిరంజన్ అనేక అంతర్జాతీయ కార్యశాలలను నిర్వహించి, కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీలో జ్ఞాన అంతరాలను తగ్గించేందుకు యత్నించారు. వియత్నాంలో శిక్షణతో పాటు బోధించే అవకాశం అందుకున్న డాక్టర్ నిరంజన్ ను గీతం ఉన్నతాధికారులు అభినందించి, అంతర్జాతీయ విద్యా కార్యకలాపాలలో ఆయన విజయం కొనసాగాలని అభిలషించారు.



# బిజెపి మేళ్లచేర్వు మండలం ప్రధాన కార్యదర్శిగా గొల్ల వినోద్

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**



భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా శ్రీలత రెడ్డి ఆదేశం అనుసారం మండల కమిటీ విస్తరణలో భాగంగా మేళ్లచేర్వు మండల ప్రధాన కార్యదర్శిగా గొల్ల వినోద్ ను ఎన్నిక చేయటం జరిగింది. ఎన్నిక అనంతరం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుండెబోయిన వీరబాబు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల ప్రధాన కార్యదర్శి పదవి అప్పజెప్పిన జిల్లా అధ్యక్షులు చల్ల శ్రీలత రెడ్డి,కి రాష్ట్ర నాయకులకు,జిల్లా నాయకులకు,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పంగ గురుస్వామి,తుమ్మల శ్రీనివాసరావు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్ కొరకు విద్యాభివృద్ధికి కృషి చేస్తాం

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చేర్యాల మండలంలోని శభాష్ గూడెం గ్రామ ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మరాఠీ సంతోష్ మాట్లాడుతూ ..ఈ అక్షరాభ్యాసం ద్వారా విద్యార్థులకు బడి పట్ల ఆసక్తి పెరుగుతుందని మరియు బడికి బడి పట్ల ఉన్నటువంటి భయాన్ని తొలగిస్తుందని, విద్యార్థుల భవిష్యత్తు కొరకు విద్యాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఏ.పీ.సీ చైర్మన్ గుడ్డేటి కనక లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రాగుల రాంబాబు, ఉపాధ్యాయినులు సోమారపు రేణుక,బండమీది స్వప్న, పిల్లల తల్లిదండ్రులు మరియు మహిళా సంఘాలు, ప్రతినిధులు, వివో జి. పూర్ణ, విద్యార్థులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు

## ఘనంగా సన్మానించిన మైనార్టీ నాయకులు ఎస్ఎం గౌసన్

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**

కొడంగల్ మండల కేంద్రంలోని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ గురునాథ్ రెడ్డిని మైనారిటీ నాయకులు సన్మానించారు. శుక్రవారం ఆయన జన్మదినం సందర్భంగా కొడంగల్ లో మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో పూల మాలలు, శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ ఖాన్, నూర్ ఖాన్, సయ్యద్ వాహేద్ రజ, రహమాత్ ఖాన్, మొహమ్మద్ రహీం, సయ్యద్ ఖాలీద్, ఇంతియాజ్, డాక్టర్ నజీరుద్దీన్ తాహేర్, మొహమ్మద్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
www.aakshitha.com
సినిమా
CINEMA





## 'వార్ 2' కోసం నిర్మాతల వార్?

సినిమా పానిండియా రంగు పూసుకున్న తర్వాత.. సౌత్ సినిమాలకు నార్త్‌లో డిమాండ్ బాగా పెరిగిపోయింది. అయితే.. నార్త్ సినిమాలకు మాత్రం సౌత్‌లో అనుకున్నంత గిరాకీ లేనిమాట వాస్తవం. ఈ విషయంలో బాలీవుడ్ కాస్త అసహనంగానే ఉంది. అయితే.. యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ప్రస్టేజియస్ ప్రాజెక్ట్ 'వార్ 2' విషయంలో మాత్రం సౌత్‌లో కూడా మంచి బజ్ ఉంది. కారణం 'ఎన్టీఆర్'.ఈ సినిమాలో తారక్ పాత్ర హృతిక్ రోషన్ పాత్రకు ధీటుగా ఉంటుందని, ఆయనపై ప్రత్యేకంగా పాటలు, డ్యాన్సులు కూడా ఉంటాయని, భారీ పోరాట సన్నివేశాలను కూడా తారక్‌పై తీశారని, ఇందులో తారక్ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపిస్తారని.. ఇలా రకరకాల వార్తలు మీడియా సర్కిల్స్‌లో వినిపించడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో 'వార్ 2'పై అంచనాలు అంబరాన్ని తాకాయి. దాంతో ఈ సినిమా తెలుగు హక్కుల కోసం ప్రముఖ నిర్మాతలు పోటీ పడుతున్నట్టు తెలుస్తున్నది. ముఖ్యంగా టాలీవుడ్‌లో మంచి ఫామ్‌లో ఉన్న ఇద్దరు అగ్ర నిర్మాతలు ఈ సినిమా హక్కుల కోసం ప్రయత్నిస్తున్నారట. 'వార్ 2' తెలుగు హక్కులు 120కోట్ల మేరకు పలికే అవకాశం ఉందని సమాచారం. గతంలో ప్రభాస్ 'ఆదిపురుష్' సినిమాను కూడా 120కోట్లకు విక్రయించిన విషయం తెలిసిందే.



## నా మాటల్ని అపార్థం చేసుకున్నారు!

### 'రెట్రో' వ్యాఖ్యలపై విజయ్ వివరణ

ఇటీవల జరిగిన 'రెట్రో' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో తాను చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు అగ్ర నటుడు విజయ్ దేవరకొండ. పహల్గాం దాడిని ఖండిస్తూ ఆయన మాట్లాడిన మాటల్లో 'ట్రైబ్' అనే పదం వాడటం వివాదానికి దారితీసింది. తన మాటల వెనకున్న ఉద్దేశ్యాన్ని కొందరు అపార్థం చేసుకున్నారని, ఏ వర్గాన్నీ ,తెగనూ కించపరచడం తన అభిమతం కాదని విజయ్ దేవరకొండ తెలిపారు. 'చారిత్రక, నిఘంటువు అర్థంలోనే నేను ఆ పదాన్ని ఉపయోగించాను. నాగరికత తొలినాళ్లలో మనమందరం తెగలుగా, విభిన్న జాతులుగా ఉన్నామనే అర్థంలో నేను 'ట్రైబ్స్' అనే పదాన్ని వాడాను. అంతేకానీ ఇప్పుడున్న షెడ్యూల్ ట్రైబ్స్‌ను ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదు. నేను షెడ్యూల్ ట్రైబ్స్ వారిని ఎంతగానో గౌరవిస్తాను. ప్రేమిస్తాను. మన సమాజ పురోభివృద్ధిలో వారు ముఖ్య భాగమని భావిస్తాను. దేశ ప్రజలంతా కలిసికట్టుగా ముందుకు సాగాలి. ఐక్యంగా ఉండాలని మాట్లాడాను. నేను ఏ సమూహంపైన ఉద్దేశ్యపూర్వకంగా వివక్ష చూపలేదు. వారందరూ నా కుటుంబ సభ్యులు, సోదరులు. నా మాటలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే విచారం వ్యక్తం చేస్తున్నా. శాంతి, పురోభివృద్ధి, ఐక్యత కోసం నా సినిమా మీడియాను ఉపయోగిస్తాను' విజయ్ అన్నారు.



## బుజ్జి కన్నా అని పిలిచారు!

తమిళ చిత్రం 'లవ్‌టుడే' ద్వారా తెలుగు ప్రేక్షకులకు కూడా చేరువైంది కథానాయిక ఇవానా. 'సింగిల్' చిత్రంతో ఈ భామ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నది. శ్రీవిష్ణు హీరోగా కార్తీక్‌రాజు దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమా ఈ నెల 9న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శనివారం ఇవానా విలేకరులతో ముచ్చటించింది. గీతా ఆర్ట్స్ వంటి పేరొందిన సంస్థ ద్వారా తెలుగు తెరకు పరిచయం కావడం ఆనందంగా ఉందని చెప్పింది. ఈ సినిమాలో తాను డ్యాన్సర్ హరిణి పాత్రలో కనిపిస్తానని, అందరితో సరదాగా ఉంటూ కుటుంబం కోసం, తను ప్రేమించిన వారికోసం ఏం చేయడానికైనా సిద్ధపడే అమ్మాయిగా తన క్యారెక్టర్ భిన్న పార్శ్వాల్లో సాగుతుందని తెలిపింది. 'ఫుల్‌లెంగ్త్ ఫన్ మూవీ ఇది. ఫ్యామిలీతో హాయిగా ఎంజాయ్ చేసేలా ఉంటుంది. తెలుగు చాలా బ్యూటీఫుల్ లాంగ్వేజ్. ఈ సినిమా కోసం తెలుగు నేర్చుకోవడానికి ప్రయత్నించా. శ్రీవిష్ణు చాలా సహాయం చేశారు' అని ఇవానా చెప్పింది. ఈ సినిమా ప్రెస్‌మీట్ సందర్భంలో అక్కడికొచ్చిన అభిమానులు 'లవ్‌టుడే'లో తన క్యారెక్టర్ నేమ్ అయిన బుజ్జి పేరుతో 'బుజ్జి కన్నా' అని పిలవడం ఆనందాన్నిచ్చిందని, పాత్ర పేరును గుర్తుపెట్టుకొని పిలవడానికి మించిన ఆనందం ఓ నటికి మరొకటి ఉండదని తెలిపింది.



## 'పెద్ది'తో ఆటపాట?

సక్సెస్, ఫెయిల్యూర్స్‌తో సంబంధం లేకుండా యువతలో తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది శ్రీలీల. ఈ అచ్చ తెలుగందానికి సరైన హిట్ పడితే చూడాలన్నది అభిమానుల కోరిక. ఇటీవల విడుదలైన 'రాబిన్‌హుడ్' సినిమా సైతం శ్రీలీలకు నిరాశే మిగిల్చింది. అయినా అవకాశాల్ని అందిపుచ్చుకునే విషయంలో తగ్గేదేలే అంటున్నదీ అమ్మడు. ప్రస్తుతం ఈ సొగసరి నాలుగు భారీ చిత్రాల్లో నటిస్తున్నది. తాజా సమాచారం ప్రకారం పాన్ ఇండియా చిత్రం 'పెద్ది'లో ఈ భామ రామ్‌చరణ్ సరసన ప్రత్యేకగీతంలో నర్తించనున్నదని తెలిసింది. దర్శకుడు బుచ్చిబాబు సానా రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్‌గ్లింప్స్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. ఈ సినిమాలో ఐటెంసాంగ్ కోసం చిత్ర బృందం శ్రీలీలను సంప్రదించినట్లు వార్తలొస్తున్నాయి. అయితే ఆమె నుంచి ఇంకా అంగీకారం రావాల్సి ఉందని చెబుతున్నారు. 'పుష్ప-2' చిత్రంలో 'కిస్సిక్..' అంటూ శ్రీలీల చేసిన స్పెషల్‌సాంగ్ చాలా పాపులర్ అయింది. ముఖ్యంగా మాస్‌ను బాగా ఆకట్టుకుంది. ఈ నేపథ్యంలో 'పెద్ది' చిత్రంలో ఐటెంసాంగ్ వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం శ్రీలీల తెలుగులో మాస్ జాతర, లెనిన్, హిందీలో ఆషికీ-3, తమిళంలో పరాశక్తి చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.





## దిల్‌రాజు లార్వెన్ ఏఐ సంస్థ ప్రారంభం

ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ప్రొడక్ట్ కంపెనీ లార్వెన్ ఏఐ స్టూడియో శనివారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. క్వాంటమ్ ఏఐ గ్లోబల్ సంస్థతో కలిసి ఆయన ఈ సంస్థకు శ్రీకారం చుట్టారు. ఈ వేడుకకు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కంపెనీ లోగోను అగ్ర నిర్మాత అల్లు అరవింద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దిల్‌రాజు మాట్లాడుతూ 'రెండు సంవత్సరాల క్రితం నాకు ఈ ఐడియా వచ్చింది. భవిష్యత్తులో ఏఐ అన్ని రంగాలను ప్రభావితం చేయబోతున్నది. స్క్రిప్ట్, ప్రీప్రొడక్షన్, షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ ఇలా సినిమాకు సంబంధించిన అన్ని ప్రక్రియలను సులభతరం చేసేలా టూల్స్‌ని రూపొందించాం. ఈ ప్రాజెక్ట్ విషయంలో అనేక మంది దర్శకులతో చర్చించి సలహాలను తీసుకున్నాం. ఈ ఏఐ టూల్స్ స్క్రిప్ట్ దశలోనే సినిమాను ప్రీవిజువలైజ్ చేస్తాయి. ఈ టెక్నాలజీ వల్ల సక్సెస్ శాతాన్ని పెంచుకునే వీలుంటుందని భావిస్తున్నా. అలాగే ఫిల్మ్ మేకింగ్‌లో సమయాన్ని, డబ్బుని ఆదా చేయడానికి కూడా ఉపయోగించుకోవచ్చు. కొత్త దర్శకుల సృజనాత్మకతను పెంపొందించడానికి ఈ టూల్స్ ఎంతగానో దోహదం చేస్తాయి.

# సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సిఎం రేవంత్ రెడ్డికి కొత్తగా సీపీఆర్వోగా గుర్రం మ ల్సూర్ నియమితులయ్యారు. గతంలో అనేక కీలక పద వులు నిర్వహించిన మల్సూర్ నాటి కేంద్రమంత్రి వేణుగో పాలాచారి వ్యవ పిఎస్‌గా కూడా పని చేశారు. తనను సిపిఆర్‌వోగా నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞత లు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మల్సూర్‌ను అభినం దించారు. ఇప్పటి వరకు సిపిఆర్‌వోగా పనిచేసిన అయో ధ్యారెడ్డి సమాచార కమిషనర్‌గా నియమితులయ్యారు.

## పోరాట ఫలితమే రెడ్డీస్ ల్యాబ్ కార్మికులకు రూ.13,030 వేతన పెంపు

### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



మిర్యాలగూడ, జూన్ 13 అక్షిత ప్రతినిధి :

కార్మికుల సంక్షేమాని కోసం సిఐటియు రాజీలేని పోరాటాల నిర్వహిస్తుందని దానిలో భాగంగానే డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీ యూనిట్ ఫైవ్ పెద్దదేవులపల్లిలో పర్మినెంట్ కార్మికులకు ఉన్న వేతనం పైన 13,030 రూపాయలు పెంచుతూ అగ్రిమెంట్ చేయడం జరిగిందని ఎక్స్ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. హైదరాబాదులో జెసిఎల్ సమక్షంలో ఒప్పందం చేసుకుని పరస్పర ఒప్పంద పత్రాలు తీసుకోవడం జరిగిందన్నారు. యూనిట్ ఫైవ్ యాజమాన్యం కృష్ణారావు వంశీకృష్ణ, అంజయ్య చర్చలో పాల్గొన్నారని తెలిపారు. యాజమాన్యాలు కార్మికులు హక్కులను విధులను గుర్తిస్తే ఎంతటి విజయాలైన సాధించవచ్చున్నారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున హాజరై సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏ శ్రీను, ఎస్ వేణుగోపాల్, సత్యనారాయణ, ప్రసాద్, సింగం సైదులున్నారు

## తాళ్లగడ్డ స్కూల్ కు ప్రహరీగోడ

మిర్యాలగూడ జూన్ 13 అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎంతో కాలంగా ప్రహరీ గోడ సరిగా లేక విద్యార్థిని ఇబ్బంది పడుతుండడంతో నేడు బడిబాట కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, దాతలు కాంగ్రెస్ నాయకులు బంటు లక్ష్మీనారాయణ సహకారంతో నిర్మిస్తున్న ప్రహరీ గోడ శంకుస్థాపన చేశారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫామ్ అందజేశారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అక్షరాలు దిద్దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని



అన్నారు. అలాగే ఉపాధ్యాయులందరూ మంచి విద్యను అందిస్తూ పిల్లలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎల్. బాలునాయక్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# కొత్తగా 571 పాఠశాలలు

### హెచ్‌ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో పాఠశాలలు ఏర్పాటు

### పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం

### విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బోధన

### అందుకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు

### అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు– నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్‌ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ– ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు– కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు– బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అందరికీ విద్యనుచేరువ చేయాలన్న లక్ష్యంతో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు– నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఅవుట్లలో ప్రజల అవసరాల కోసం కోటాయించిన స్థలాల్లో బడులు నిర్మించాలని ఆదేశించారు. గురుకులాల తరహాలో సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేయాలని సూచించారు. డేస్కాలర్లకూ భోజనం, యూనిఫామ్, పుస్తకాల సరఫరాపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు కుటుంబం, సమాజంపై బాధ్యత తెలిసేలా కౌన్సిలింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు.

## కెటిఆర్‌కు ఎసిబి నోటీసులు

### కక్షసాధింపు చర్యగా అని కవిత విమర్శలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఫార్ములా–ఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేయడాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఖండించారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. కాంగ్రెస్ సర్కార్ మళ్లీ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మీరు ఎన్ని కుట్రలు పన్నినా మీ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతాం అని పేర్కొన్నారు. ఫార్ములా ఈ కేసులో ఈనెల 16న విచారణకు రావాలని అవినీతి నిరోధక శా(ఏసీబీ) మరోసారి కేటీ–ఆర్‌కు నోటీ–సులు జారీ చేసింది. మే 26నే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని గతంలో ఏసీబీ నోటీ–సులు ఇచ్చింది. విదేశీ పర్యటన షెడ్యూల్ ఉందని.. తిరిగి వచ్చాక హాజరవుతానని కేటీ–ఆర్ సమాధానం ఇచ్చారు. దీంతో తాజాగా ఇప్పుడు విచారణకు హాజరు కావాలని కేటీ–ఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు ఇచ్చింది.

## ఎసిబి కేసుల్లో నిజాలు తేలుద్దామా

### లై డిటెక్టర్ పరీక్షకు సిఎం రేవంత్ సిద్దమా

### ఎక్స్ వేదికగా సవాల్ విసిరిన బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైరయ్యారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రి ప్రజల దృష్టి మరల్చేందుకు పూటకో వేషం వేస్తున్నాడు.. రోజుకో కుట్ర చేస్తున్నాడు..ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం, బ్యాంకు ద్వారా పంపిన 44 కోట్ల రూపాయలు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్ లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు పంపాడు. చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరవడంతోపాటు–.. విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తానని మాటిస్తున్నాను. అయితే, పదేళ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉంది. ఇద్దరిపై కూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కొనే దమ్మూ, ధైర్యం ఈ పిరికి ముఖ్యమంత్రికి ఉన్నదా? అని ప్రశ్నించారు. ఓవైపు మీ దివాళాకోరు విధానాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అని ఓ ముఖ్యమంత్రిగా నిస్సిగ్గుగా మీ అసమర్థతను చాటుకుంటున్న ఈ తరుణంలో.. విచారణల కోసం ప్రజాధనాన్ని వృధా చేయడం మానుకుని, వెంటనే లై డిటెక్టర్ టెస్టుకు సీఎం రేవంత్ సిద్ధం కావాలని పేర్కొన్నారు. కేటీఆర్‌కు తాజాగా ఏసీబీ నోటీ–సులు జారీ చేసింది. ఫార్ములా ఈ కారు రేసు కేసులో జూన్ 16న విచారణకు హాజరు కావాలంటూ నోటీసుల్లో పేర్కొంది. ఆ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌పై దుయ్యబట్టారు.

## 9 ఏళ్ల క్రితం కేసు కొట్టేయండి

### 20కి వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తొమ్మిదేళ్ల క్రితం గచ్చిబౌలి పీఎస్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. తొమ్మిదేళ్ల క్రితం గోపన్‌పల్లిలోని వివాదాస్పద భూమిలో ఉన్న సొసైటీ– గదిని జేసీబీతో కూల్చివేశారని, కులం పేరుతో దూషించారని రేవంత్‌రెడ్డితో పాటు– ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మణ్‌పై పెద్ది రాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. దీనిపై అప్పట్లో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై పెద్దిరాజుకు నోటీ–సులు జారీ చేసిన హైకోర్టు.. తదుపరి విచారణను ఈనెల 20కి వాయిదా వేసింది.

# పురిట్లోనే బిడ్డ మరణం తట్టుకోలేక ఆత్మహత్య

నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :

):జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఓ యువకుడు ఆత్మహత్య కలకలం రేపుతోంది. సాయిలు అనే యువకుడు ఆస్పత్రి ఆవరణలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే సాయిలు బలవన్మరణానికి గల కారణాలు తెలిసి అంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భర్త మరణంతో భార్య కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. అప్పుడే పుట్టిన బిడ్డ అనారోగ్యంతో మరణించడంతో ట్టుకోలేక పోయిన సాయిలు అనే యువకుడు ఉరేసుకుని ఆస్పత్రి ఆవరణలో మృతి చెందాడు. జిల్లాలోని జుక్కల్ మండలం మాహమ్మదా బాద్ గ్రామానికి చెందిన పానుగంటి సాయిలుకు కొద్ది నెలల క్రితం వివాహం జరిగింది. భార్య గర్భవతి కావడం, భార్యకు పురిటి నొప్పులు రావడంతో డెలివరీ కోసం ఆస్పత్రికి తీసుకొచ్చాడు. మరికొద్ది గంటల్లో తమకు బాబో, పాపో పుట్టబోతున్నారని ఆ దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. కానీ వారి ఆనందం ఎంతో సేపు నిలవలేదు. డెలివరీ తర్వాత వైద్యులు చెప్పిన విషయంతో సాయిలు తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. సాయిలు భార్యకు పండంటి మగ బిడ్డ జన్మించాడు.


**CHANGE OF NAME**

I, MANNEBOINA DURGA MADHAVI

R/O H.NO.3-13-139, CHANIKYAPURI COLONY, FCI ROAD, MALLAPUR, RACHAKONDA-MEDCHAL-500076, TS. Have changed my name as MANNEBOINA DURGA MADHAVI YADAV W/O MANNEBOINA KRISHNA YADAV for all future purpose.

**CHANGE OF NAME**

I, Manneboina Krishna Yadav

S/o Manneboina Narsimhulu R/o H. No. 3-13-139, Chanikyapuri Colony, FCI Road, Mallapur, Rachakonda-Medchal-500076. Have changed my name from M B Krishna S/o M Narsimhulu Yadav to Manneboina Krishna Yadav S/o Manneboina Narsimhulu Yadav for all future purpose.


Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073